



సీఎంగా ప్రమాణం చేస్తున్న చంద్రబాబునాయుడు



చంద్రుడి పట్టాభిషేకానికి..

ప్రభంజనం

- కేసరపల్లికి భారీగా కూటమి శ్రేణులు
- కార్యకర్తలతో కిక్కిరిసిన.. ఎన్‌హెచ్ - 16

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/గన్నవరం): చంద్రుడి పట్టాభిషేకానికి జన ప్రభంజనం తోడైంది. ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఊరూ వాడా ఏకమై కేసరపల్లికి కదలి వచ్చింది. ప్రమాణస్వీకారం ముగిసే వరకు కూడా ప్రజలు ప్రవాహంలా వస్తూనే ఉన్నారు. తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా జాతీయ రహదారిపై పోలీసు లు బారికేడ్లు ఏర్పాటు చేసి నిలువరించే ప్రయత్నం చేసినా.. తమ అభిమాననేతను చూడ నివ్వరా అంటూ వాటిని తోసుకుని మరీ చొచ్చుకు వచ్చారు. అరలక్ష మందికి మాత్రమే గ్యాలరీలు ఏర్పాటు చేసినా.. మరో లక్ష మంది జనం అదనంగా తరలి వచ్చారు. వచ్చేవాళ్ళు, వెళ్ళేవాళ్ళతో జాతీయ రహదారి ఎన్‌హెచ్ - 16 రద్దీగా మారిపోయింది. పాస్‌లున్న వీవీఐపీలు, వీఐపీలు గ్యాలరీల్లో కూర్చునే అవకాశం దక్కలేదు. అయినా తమ అభి మాన నేత కోసం నుంచుని ఎల్‌ఈడీ స్ర్కీన్ల మీద వీక్షించారు. ప్రమాణ స్వీకారాన్ని ప్రత్యక్షంగా వీక్షిం చటం సాధ్యం కాని వారంతా జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్లపై కార్యక్ర మాన్ని వీక్షించారు. ప్రతి ఎల్‌ఈడీ స్ర్కీన్ దగ్గర టెంట్లు ఏర్పాటు చేయటంతో ప్రజలు అక్కడే కూర్చుని ప్రమాణ స్వీకారం ఆద్యంతం వీక్షించారు. ఎల్‌ఈడీ స్ర్కీన్ల దగ్గర ఉన్న జనాలు కూడా మినీ సభలను తలపించాయి.



తుళ్లూరు శిబిరం వద్ద మహిళల సంబరాలు



గన్నవరం వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్

అమాత్యులయ్యారు..

- మూడు జిల్లాలు.. నలుగురు మంత్రులు
- ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ముగ్గురికి చోటు
- బాపట్ల జిల్లా నుంచి గొట్టిపాటి రవికి అవకాశం
- ఊరూ వాడా ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు

..అనే నేను అంటూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకారాలను జిల్లావ్యాప్తంగా తిలకించిన కూటమి శ్రేణుల, సామాన్య ప్రజల సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలుత చంద్రబాబు అనంతరం మంత్రులు కృష్ణా జిల్లా కేసరపల్లిలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో ప్రమాణ స్వీకారోత్స వాన్ని ప్రజలు తిలకించేందుకు ఎక్కడికక్కడ ముఖ్య కూడళ్లలో ప్ర భుత్వం ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేసింది. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా తమ నేతల ప్రమాణ స్వీకారాలను కేరింతలు కొడుతూ తిలకించారు. ఇక ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ముగ్గురికి, బాపట్ల జిల్లా పరిధి నుంచి ఒకరికి మంత్రి వర్గంలో చోటుదక్కింది. టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యే లుగా గెలిచిన లోకేశ్(మంగళగిరి) అన గాని సత్య ప్రసాద్ (రేపల్లె), గొట్టిపాటి రవికుమార్(అద్దంకి), జనసేన నుంచి పోటీ చేసిన నాదెండ్ల(తెనాలి)లను చంద్రబాబు తన మంత్రి వర్గంలో చేర్చుకున్నారు. వీరి చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అదే సమయంలో వారివారి నియోజక వర్గాలతో పాటు జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు కూడా మిఠాయిలు పంచుకుని టపాకాయలు కాల్చి ఆనందో త్సాహాలు ప్రదర్శించారు. తమ నేతల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని మంత్రుల అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

మంగళగిరి, రేపల్లె / గుంటూరు, బాపట్ల, తెనాలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మంత్రి వర్గంలోకి గుంటూరు నుంచి ఇద్దరు, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరికి చోటు దక్కింది. మొత్తంమీద మూడు జిల్లాలు నలుగురికి మంత్రి పదవులు దక్కాయి. కృష్ణా జిల్లా కేసరపల్లి వేదికగా వీరింతా బుధవారం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో ఆయా నియోజకవర్గాలతో పాటు జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. గత టీడీపీ ప్రభుత్వంలో లోకేశ్ మంత్రి పదవిని చేపట్టారు. ప్రజాక్షేత్రంలో గెలవాలన్న ఆయన కలను మంగళగిరి వాసులు ఈ సారి నెరవేర్చారు. అత్యధిక మెజార్టీతో గెలిచిన లోకేశ్‌ను చంద్రబాబు మంత్రిగా ఎంపిక చేశారు. సామాజిక సమీకరణలో భాగంగా బీసీలకు పెద్ద పీట వేయాలని చంద్రబాబు భావించడంతో అనూహ్యంగా అనగాని సత్యప్రసాద్‌ను అదృష్టం వరించింది. సత్యప్రసాద్ రేపల్లె ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసి మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. వరుసగా ఐదుసార్లు గెలిచి ఓటమెరుగని నేతగా గుర్తింపుపొందిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కష్టాన్ని గుర్తించిన చంద్రబాబు ఆయన్ను మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. వీరిద్దరూ కూడా మంత్రి పదవులు పొందడం తొలి సారి కావడం విశేషం. చంద్రబాబు నూతన మంత్రివర్గంలో తెనాలికి ప్రాధాన్యం ఇచ్చారు. మంత్రివర్గంలో జనసేన నుంచి ముగ్గురికి చోటు ఇవ్వగా వారిలో నాదెండ్ల మనోహర్ ఒకరు. మొదటి నుంచి మంత్రివర్గంలో మనోహర్‌కు స్థానం ఉంటుందన్న ఊహగానాలు రాగా, దానిని నిజం చేస్తూ చంద్రబాబు అవకాశం కల్పించారు. 1983లో వేమూరు నుంచి గెలుపొందిన నాదెండ్ల భాస్కర రావుకు ఎన్టీఆర్ కేబినెట్‌లో కీలక మంత్రిగా వ్యవహరించే అవకాశం దక్కగా నాలుగు దశాబ్ధాల తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేసే అవకాశం ఆయన తనయుడు మనోహర్‌కు దక్కింది.

లోకేశ్.. రెండో సారి..ఎన్నో లక్ష్యాలు

మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలను చేపట్టడం ఇది రెండోసారి. మంగళగిరి నుంచి ఎమ్మెల్యేలుగా మంత్రి పదవులు నిర్వహించిన వారిలో లోకేశ్ మూడో వ్యక్తి. లోకేశ్ 2016 లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖమంత్రి శాఖలను నిర్వహించారు. మంగళగిరిలో ఐటీ పార్కును ఏర్పాటు చేయించి కొన్ని ఐటీ పరిశ్రమలను మంగళగిరి, గన్నవరం ప్రాంతాలకు తీసుకొచ్చారు. మంగళగిరిని ఐటీ హబ్‌గా, మరో గచ్చిబౌలిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేశారు. మంగళగిరి నియోజకవర్గంపై అవగాహన ఏర్పాటు చేసుకున్న లోకేశ్ దేశంలోనే మంగళగిరిని ఓ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన మంత్రి కావడం మంగళగిరి ప్రజల అదృష్టంగానే భావించాలి. లోకేశ్.. తనకు 53,350 ఓట్ల మెజారిటీ కావాలని అభ్యర్థించగా 91,500 ఓట్ల రికార్డు మెజారిటీని ఇచ్చి ఘనంగా ఆశీర్వదించారు. దీంతో మంగళగిరి అభివృద్ధిపై లోకేశ్ పట్టుదల మరింతగా పెరిగింది. మంగళగిరిలో సాధ్యమైనన్నీ ఐటీ పరిశ్రమలను నెలకొల్పడంతో పాటు ఇతర ఉపాధి పరిశ్రమలను ప్రోత్సహించాలని లోకేశ్ భావిస్తున్నారు. మంగళగిరిని గోల్డ్‌హబ్‌గా మార్చి వేలాదిమంది స్వర్ణకారులకు చేతినిండా పని కల్పించేలా చర్యలు చేపట్టనున్నారు. చేనేత ఉత్పత్తులకు జాతీయస్థాయిలో మంచి ప్రాచుర్యాన్ని తీసుకురావడంతోపాటు మరిన్ని వీవర్స్‌శాలలను స్థాపించి నేతన్నలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు కార్యాచరణను చేపట్టారు. మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకుంటున్నారు.



నాడు స్పీకర్.. నేడు మంత్రిగా నాదెండ్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభాపతిగా చేసిన నాదెండ్ల మనోహర్‌కు నూతన మంత్రివర్గంలో మంత్రిగా పదవి లభించింది. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కుమారుడైన మనోహర్ రాజకీయ పరంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెనాలి నుంచి మూడోసారి విజయం సాధించిన మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌కు మంత్రిగా అవకాశం దక్కటంతో తెనాలిలో ఆనందం వెల్లువెత్తుతోంది. 2004 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మనోహర్ తొలిసారిగా 2004 ఎన్నికల్లో తెనాలి నుంచే కాంగ్రెస్ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. 2009 లోనూ కంగ్రెస్ తరఫునే పోటీలో నిలిచి రెండోసారి కూడా విజయాన్ని దక్కించుకున్నారు. అప్పుడే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు స్పీకర్‌గా వ్యవహరించారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో ఆయన అపజయం పొందారు. 2019 ఎన్నికల నాటికి జనసేనలో చేరి, పోటీలో నిలిచి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో కూటమి తరఫున తెనాలి సీటును దక్కించుకున్న ఆయన గతంలో తెనాలి ఎన్నికల చరిత్రలో ఎవరికీ దక్కనంతగా 48,112 మెజారిటీ సాధించారు. తమ ఎమ్మెల్యే మంత్రి అయ్యారని అభివృద్ధి విషయంలో తెనాలి దశ మారిపోతుందన్న సంతోషంలో జనం ఉన్నారు. మనోహర్‌కు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ శుభాకాంక్షలు తెలిపారు.





తీర ప్రాంతం నుంచి అనగానికి..

హ్యాట్రిక్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు అమాత్య యోగం దక్కింది. బీఎస్సీ, కంప్యూటర్స్ చదివిన సత్యప్రసాద్ మాజీ ఆర్థిక మంత్రి అనగాని భగవంతరావు సోదరుడు రంగారావు కుమారుడు. తీర ప్రాంత నియోజకవర్గమైన రేపల్లె నుంచి సత్యప్రసాద్ 2014, 2019, 2024లో వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించారు. బాపట్ల జిల్లా పరిధిలోనే అనగాని 40వేల పైచిలుకే అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. సత్యప్రసాద్‌కు మంత్రిగా అవకాశం దక్కడంతో తీరప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2019లో వైసీపీ సునామీలో కూడా రేపల్లె నుంచి ఆయన అత్యధిక మెజార్టీతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో విజయకేతనం ఎగురవేశారు. తీర ప్రాంతంలో అప్పట్లో కూచినపూడి నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఈవూరి సీతారావమ్మ మంత్రి పదవి నిర్వహించగా ఆ తర్వాత కూటమి ప్రభుత్వంలో రేపల్లె నుంచి గెలిచిన సత్యప్రసాద్‌కు మంత్రి పదవి దక్కింది.



ఓటమెరుగని రవి.. మంత్రిగా..

ఓటమెరుగని నేతగా కీర్తి గడించిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా చంద్రబాబు మంత్రివర్గంలో చోటు దక్కింది. వైసీపీ హయాంలో ఆయనను రకరకాలుగా వేధించారు. క్వారీలు మూయించారు.. వందల కోట్ల జరిమానాలు విధించారు.. కేసులు పెట్టారు.. పార్టీ మారాలని అనేక రకాలుగా ఒత్తిళ్ల పెట్టారు.. వైసీపీ వేధింపుల ధాటికి పూర్తిగా వ్యాపారాల నుంచే తప్పుకునే పరిస్థితి రవికుమార్‌కు ఏర్పడింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్నింటినీ తట్టుకుని నిలబడ్డారనే పేరును అటు కార్యకర్తల్లోనూ, ఇటు పార్టీ అధినేత దగ్గర రవికుమార్ తెచ్చుకోగలిగారు. గొట్టిపాటి కష్టాలను గుర్తించిన చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టారు. అద్దంకి నుంచి గొట్టిపాటి వరుసగా ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2004లో మార్టూరు నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గొట్టిపాటి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు . నియోకవర్గాల పునర్విభజన అనంతరం అద్దంకి నుంచి 2009, 2014, 2019, 2024లో గెలుపొందారు.

ఊరంతా.. ఉత్సాహం

- సంబరాల్లో మునిగి తేలిన ప్రజలు

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం ఊరంతా పండుగలా జరిగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు సంబరాలు చేసుకున్నారు. యువకులు ద్విచక్ర వాహనాలతో సందడి చేశారు. కేసరపల్లి వెళ్లలేని వారి కోసం అనేక ప్రాంతాల్లో భారీ ఎల్‌ఈడీ స్ర్కీన్లు ఏర్పాటు చేయగా వేలాదిమంది కార్యకర్తలు, ప్రజలు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అక్కడే సంబరాలు చేసుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. చాలా చోట్ల మధ్యాహ్న విందు కార్యక్రమాలు చేపట్టారు. కాగా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి వేలాది వాహనాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేసరపల్లికి తరలి వెళ్లాయి. దీంతో కాజ టోల్‌గేటు వద్ద, తాడేపల్లి వారధి వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోవడంతో ముందుకు వెళ్లే అవకాశం లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. రాజధాని గ్రామాల్లో మహిళలు, రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తుళ్లూరు, మందడం దీక్షా శిబిరాల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్ల వద్ద చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. చంద్రబాబు ప్రమాణం చేస్తున్న సమయంలో వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. 'న్యాయం గెలిచింది.. అమరావతి నిలిచింది' అంటూ రోడ్ల మీదకు వచ్చి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ అమరావతి ఇసుక పడవల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో వినూత్నంగా కృష్ణానదిలో పడవులతో ప్రదర్శన జరిగింది. చంద్రబాబు నిలువెత్తు కటౌట్, పవన్‌కళ్యాణ్, లోకేశ్ బ్యానర్లు, కూటమి పార్టీల జెండాలతో పడవులను అలంకరించిన పడవులతో మంతెన ఆశ్రమం నుంచి ప్రకాశం బ్యారేజి వరకు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు రాకతో అమరావతి అభివృద్ధితోపాటు అందరికీ ఉపాధి లభిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పలు గ్రామాలు, పట్టణాల్లో కూటమి శ్రేణులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని తమ నేతలకు మంత్రి పదవి రావడంపై ఆనందం వెలిబుచ్చారు. సైకో జగన్ పీడ రాష్ట్రానికి వదిలిందని పలువురు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



మంగళగిరిలో స్ర్కీన్‌పై వీక్షిస్తున్న ప్రజలు



వట్టిచెరుకూరులో స్ర్కీన్‌పై వీక్షిస్తున్న ప్రజలు



గురజాల చల్లగుండ్ల గార్డెన్స్‌లో ప్రమాణ స్వీకారం తిలకిస్తున్న ప్రజలు

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కృష్ణానదిలో ఇసుక పడవల ర్యాలీలు



సభా వేదిక వద్ద కోలాహలం







వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి



బస్సెక్కిన అభిమానం







చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

పేదలకు.. ఆహా..రం

- పేదల ఆకలి తీర్చనున్న కూటమి ప్రభుత్వం
- అన్న క్యాంటీన్‌లను విధ్వంసం చేసిన వైసీపీ సర్కార్

నరసరావుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల ఆకలి తీర్చేందుకు నాడు తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేసింది. నిత్యం వందలాది మంది పేదల ఆకలిని తీర్చాయి. తెలుగేదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో అన్న క్యాంటీన్లకు పూర్వవైభవం రానుంది. అన్న క్యాంటీన్‌ల పురుద్ధరణ ఫైల్‌పై గురువారం సీఎం చంద్రబాబు సంతకం చేయనున్నారు. మళ్లీ పేదల కడుపు నింపడానికి సీఎంగా చంద్రబాబు రంగం సిద్ధం చేస్తున్నారు.

వైసీపీ అధికారం చేపట్టగానే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పేదల నోటికి అందాల్సిన భోజనంను దూరం చేసింది. అన్న క్యాంటీన్ పథకాన్ని అటకెక్కించింది. వైసీపీ ప్రభుత్వం సాగించిన విధ్వంసం అన్న క్యాటీన్‌లను తాకింది. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలను పాడుబెట్టింది. పేదల కడుపు నింపేందుకు ఉపయోగపడిన భవనాలు అధ్వానంగా మార్చేసింది. భవనాల నిర్వహణను సంబంధిత అధికారులు గాలికొదిలేశారు. వీటిలోని భోజన ఏర్పాటుకు వినియోగించే సామాగ్రి మాయమైంది. ప్రభుత్వం ఆస్తిని రక్షించాల్సిన అధికారులు మిన్నకున్నారు. భవనాలలో వ్యర్థాలు పెరుకుపోయాయి. క్యాంటీన్ భవనాలు కనిపించనంతగా పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆకలి తీర్చిన భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంటీన్‌లను తెరవాలని తమ కడుపు నింపాలని పేదల మొరను వైసీపీ ప్రభుత్వం ఆలకించలేదు. అన్న క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తానని ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు పేదలకు హామీ ఇచ్చారు. ఈ హామీని అమలుకు చర్యలు చేపట్టారు. అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ ఫైల్‌పై సంతకం చేస్తుండటంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు

గుంటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 30,238 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 30,471 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 12,608 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం

గుంటూరు(విద్య), జూన్ 12: వేసవి సెలవుల అనతరం దాదాపు నెలన్నర తరువాత నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జడ్పీ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే తల్లిదండ్రులు విద్యార్థుల్ని పాఠశాలలకు పంపేందుకు సన్నద్ధం అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేసే విద్యాకానుక రవాణా పూర్తిచేశారు. మరోవైపు ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను గుంటూరు గోరంట్లలోని ప్రభుత్వ పాఠ్య పుస్తకాల డిపోనుంచి పంపిణీ చేశారు.

చంద్రబాబుతో నవ్యాంధ్రప్రదేశ్‌కు భరోసా: కన్నా

సత్తెనపల్లి, జూన్ 12: రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబుతో నవ్యాంధ్ర ప్రదేశ్ భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణను బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలు గు ప్రజల సమగ్ర అభివృద్ధికి పునాది వేసిన నాయకుడు చంద్ర బాబు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాల్గవసారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు నియోజక వర్గ ప్రజల తరపున ఆ యన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు.

ప్రజలకు జగనాసురుడి నుంచి విముక్తి

- అమరావతి అభివృద్ధే ధ్యేయంగా పాలన
- సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తాం
- మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, జూన్ 12: రాష్ట్రప్రజలకు జగనాసురుడి నుంచి విముక్తి కలిగిందని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం తాడేపల్లిలోని ఆయన గృహంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగిందని, సంక్షేమ పాలన పేరుతో పేదలను దోచేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యకపోగా ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి కోట్లాదిరూపాయలు అప్పులు తెచ్చి జేబులు నింపుకున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళటంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో జగన్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ అమరావతి అభివృద్ధే ధ్యేయంగా నూతన ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఐదేళ్ళ వైసీపీ పాలనలో అమరావతి రాజధానిని అభివృద్ధి చెయ్యకపోగా మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం గెలవటంతోనే అమరావతి రాజధాని అభివృద్ధి పనలను ప్రారంభించటం జరిగిందన్నారు. జగన్ పాలనలో పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టి హింసించారన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ని అమలు చెయ్యటంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి సంవత్సరం మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన మోసాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



ప్రమాణస్వీకారం అనంతరం మాట్లాడుతున్న నూతన మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, పయ్యావుల కేశవ్

ఎమ్మెల్యేలకు ట్రాఫిక్ ఇక్కట్లు

చిలకలూరిపేట అర్బన్/ గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి అశేష జనవాహిని తరలిరావటంతో ప్రకాశం బ్యారేజీపై బుధవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జామైంది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గుంటూరు నుంచి బయల్దేరిన వారు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చాలాసేపు కారులోనే వేచి ఉన్నారు. ఇక చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకోయింది. దీంతో ఆయన స్థానిక కార్యకర్త సహాయంతో ద్విచక్ర వాహనంపై సభాస్థలికి చేరుకున్నారు. అయితే అప్పటికే ప్రమాణ స్వీకార ఘట్టం ముగియడంతో అందరికీ శుభాకాంక్షలు తెలిపి వెనుదిరిగారు.



స్కూటీ పై వెళుతున్న ఎమ్మెల్యే పుల్లారావు



ప్రకాశం బ్యారేజీ పై కారులోనే వేచివున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

పిడుగు పాటుకు రైతు మృతి



సంకుర్రాతి రామస్వామి (పాత చిత్రం)

మాచవరం, జూన్ 12: పిడుగుపాటుకు రైతు మృతి చెందిన ఘటన మండలంలోని పిన్నెల్లి గ్రామంలో బుధవారం సాయం త్రం జరిగింది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా వున్నాయి. గ్రామానికి చెందిన సంకుర్రాత్రి రామస్వామి (34) ట్రాక్టర్‌తో పొలం దున్నేందుకు పొలానికి వెళ్లాడు. పొలం దున్ను తున్న క్రమంలో వర్షం రావడంతో తలదాచుకునేందుకు చెట్టుకింద కు వెళ్తున్నాడు. అంతలోనే ఉరుములు, మెరుపులతో పెద్ద శబ్దం రావడంతో షాక్‌కు గురై అక్కడే కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో పొలాల్లో వున్న ఇరుగుపొరుగు వారు చూసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొన ఊపిరితో వున్న రామస్వామిని గ్రామంలోకి తీసుకొస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు, బంధువులు తెలిపారు. మృతునికి భార్య మల్లేశ్వరితో పాటు ఇద్దరు పిల్లలు వున్నారు. విషయం తెలిసిన బంధువులు, కుటుంబసభ్యులు బోరున విలపించసాగారు.

పలు రైళ్ల పునరుద్ధరణ

గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఆగస్టు నెల 14, 15 తేదీల వర కు రద్దు చేసిన పలు రైళ్లను ఈ నెల 21వ తేదీ నుంచి పునరుద్ధరిస్తూ రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 21వ తేదీ నుంచి నెంబరు. 07628 విజయవాడ - గుంటూరు, నెంబరు. 07786 గుంటూరు - రేపల్లె, నెంబరు. 07873 రేపల్లె - తెనాలి, ఈ నెల 22 నుంచి నెంబరు. 07781 విజయవాడ - మాచర్ల, ఈ నెల 23 నుంచి నెంబరు. 07782 మాచర్ల - విజయవాడ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు డీఆర్ఎం ఎం.రామకృష్ణ బుధవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి నెంబరు. 07874 తెనాలి - రేపల్లె, నెంబరు. 07875 రేపల్లె - తెనాలి, నెంబరు. 07876 తెనాలి - రేపల్లె, నెంబరు 07787 రేపల్లె - గుంటూరు, నెంబరు. 07887 గుంటూరు - తెనాలి, నెంబరు. 07888 తెనాలి - రేపల్లె రైళ్లను పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు ఈ నెల 24 నుంచి నెంబరు 07889 రేపల్లె - మార్కాపురం రోడ్డు, నెంబరు 07890 మార్కాపురం రోడ్డు - రేపల్లె, నెం బరు 07282 తెనాలి - గుంటూరు, నెంబరు 07864 గుంటూరు-విజయవాడ రైళ్లను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర మంత్రి వర్గ కూర్పు అద్భుతం

- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్ 12: అన్నీ వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకం పాటిస్తూ, యువతరానికి పెద్దపీట వేసిన రాష్ట్ర మంత్రివర్గ కూర్పు అద్భుతంగా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి మంత్రి వర్గంలో 17 మంది కొత్తవారికి అవకాశం కల్పించడాన్ని సాహసోపేతమైన నిర్ణయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి నిదర్శనం అని జీవీ అభివర్ణించారు. నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు క్యాబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారంతో పాటు అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాలకు ప్రాధాన్యం లభించేలా మంత్రుల ఎంపికలో చంద్రబాబు జాగ్రత్తలు తీసుకున్నారని జీవీ కితాబిచ్చారు. సంక్లిష్ట సమయంలో రాష్ట్ర పునఃనిర్మాణం సవాళ్లను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంచుకున్న ఈ జట్టు.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156,167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

రాష్ట్ర రాజకీయాల్లో రికార్డులు చంద్రబాబుకే సొంతం

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజకీయాల్లో అరుదైన రికార్డులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే సొంతమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం ఆమె చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభి షేకం చేశారు. నాలుగోసారి ముఖ్య మంత్రిగా ప్రమాణం చేసి చంద్రబాబు మరో రికార్డు సృష్టించారని ఈ సంద ర్భంగా ఆమె అన్నారు. దార్శనికుడి పాల నలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతుందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ఆమె గుంటూరు పశ్చిమ కార్యాలయంలో భారీ ఎల్ఈడీ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎల్ఈడీ స్క్రీన్‌లో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం పార్టీ నేతలు, ప్రజలకు గళ్లా మాధవి భారీ విందు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఈ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గళ్లా మాధవి మాట్లాడుతూ నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు రికార్డును ఎవరూ చెరపలేరని అన్నారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పూర్వవైభవం

● తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్


కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ చెప్పారు. చంద్రబాబు ముఖ్య మంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం సాయంత్రం గుంటూరు తూర్పు కార్యాలయంలో ఆయన కేక్ కట్ చేసి చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఒకరికొకరు కేక్ తినిపించుకుని సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా రాష్ట్రమంతటా సంబరాలు అంబరాన్ని అంటాయన్నారు. రాష్ట్రంలో సైకోపాలనను అంతం చేసిన కూటమి పట్ల ప్రజల్లో అభిమానం వల్లే ఈ సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిస్టీ, మీరావలి, పిచ్చిరెడ్డి, సత్యం, ఏడుకొండలు, బేల వెంకటేశ్వరరావు, చిలకా వెంకటేశ్వరరావు, జిలాని, రాజేశ్, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెమ్మసానికి అభినందనలు తెలిపిన నసీర్

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌కు తూర్పు ఎమ్మెల్యే నసీర్ బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. పెమ్మసానిని శాలువాతో సన్మానించారు.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగో పర్యాయం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణా కేంద్రం(జీపీఎన్) డైరెక్టర్ దాసరి రాజా మాస్టారు బుధవారం శాలువాతో సన్మానించారు.


రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ యువనేత, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు బుధవారం దుశ్శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని, చంద్రబాబుకు, లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

పెన్షనర్లకు కరువు భత్యం పెరుగుదల విధి విధానాలు

గుంటూరు, జూన్ 12: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటే పెన్షనర్లకు కరువు భత్యం (డీఏ) పెరుగుదల విధి విధానాలను రాష్ట్ర పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య వివరించారు. నెలవారీ వేతనాలపై ఆధారపడే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల కొనుగోలు శక్తి ధరల పెరుగుదల కారణంగా నానాటికి క్షీణిస్తుందన్నారు. రూపాయి విలువ దిగజారుతున్న నేపథ్యంలో నిజ వేతనాలు తగ్గుతున్నాయన్నారు. దీంతో వేతన జీవుల, పెన్షనర్ల ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను ఆదుకోవటానికి కేంద్ర ప్రభుత్వం ఆరు నెలలకొకసారి కరువు భత్యం ప్రకటిస్తుందన్నారు. కేంద్రం ప్రకటించిన డీఏ శాతాన్ని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు డీఏ మంజూరు చేస్తుందన్నారు. ఎంత శాతం డీఏ ఇవ్వాలనే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాతిపదికన నిర్ధారిస్తుందనే విషయం తెలుసుకోవాలని పెన్షనర్లకు ఉంటుందన్నారు.

మూడు రకాల ధరల సూచికలు అఖిల భారత కంజూమర్స్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా వినియోగదారుల ధరల సూచికలు మూడు రకాలుగా ఉంటాయన్నారు. మొదటిది పారిశ్రామిక వర్కర్ల వినియోగదార్ల ధరల సూచిక కాగా, రెండోది వ్యవసాయ రంగం కూలీల ధరల సూచిక, మూడోది గ్రామీణ కూలీల ధరల సూచికగా పేర్కొన్నారు. అఖిల భారత పారిశ్రామిక వర్కర్ల వినియోగదారుల ధరల సూచిక ప్రాతిపదికగా మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఆరు నెలలకోసారి డీఏ శాతాన్ని నిర్ధారించి ప్రకటిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 78 మహా నగరాల నుంచి వినియోగదారులు 24 రకాల వస్తువులకు చెల్లించే ధరలను సేకరిస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఒక శాతం డీఏకు రాష్ట్ర ప్రభుత్వం 0.856 శాతం డీఏ చెల్లిస్తుందన్నారు. డీఏ మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోసారి జాప్యం చేస్తుందన్నారు. కేంద్రం తరహాలో ప్రతి మార్చి, సెప్టెంబరు నెలలో డీఏ వాయిదాలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాన్ని సత్వరమే ప్రకటించాలని వీరయ్య కోరారు.


జిల్లా కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు


హిమనీ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ వద్ద వీక్షకులు

అంబరాన్ని అంటిన సంబరాలు

● జిల్లా అంతటా సంబరాల్లో మునిగి తేలిన కూటమి శ్రేణులు
● గన్నవరం వైపు బారులు తీరిన వేలాది వాహనాలు

గుంటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా జిల్లాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. మూడు పార్టీలకు చెందిన యువకులు రోడ్ల మీద ద్విచక్ర వాహనాలతో సందడి చేశారు. పసుపు కండువాలు తిప్పుతూ, కేరింతలు కొడుతూ నగర వీధుల్లో హడావుడి చేశారు. ఆ వాహనాలపైనే ఎన్టీఆర్ జిల్లా కేసరపల్లికి బయలుదేరారు. కేసరపల్లి వెళ్లలేనివారి కోసం జిల్లాలో అనేక ప్రాంతాల్లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. వేలాదిమంది కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఎల్ఈడీ స్క్రీన్లలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. అక్కడే సంబరాలు చేసుకున్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. కాగా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి వేలాది వాహనాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లాయి. కాజ టోల్‌గేటు వద్ద బుధవారం ఉదయం వందలాది వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు కొన్ని వాహనాలను ఆపేశారు. దీంతో కొంతమంది టీడీపీ నేతలు, కార్యకర్తలు అక్కడే బైఠాయించారు. ఆ తరువాత పరిస్థితిని సర్దుబాటు చేసి వారిని పంపించారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా గుంటూరు నగరంలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు చేసుకున్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో టీడీపీ నాయకులు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల శివరామయ్య మాట్లాడుతూ చంద్రబాబు ప్రమాణ స్వీకారంతో రాష్ట్రంలో ప్రజా పరిపాలనకు నాంది పలికిందన్నారు. టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 50 ఏళ్లకే పించను ఇస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో కొత్తూరి వెంకట్, బొబ్బిలి రామారావు, మల్లెంపూడి శ్రీనివాసరావు, దయారత్నం, చిన్నబాజీ, హుస్సేన్, శంకర్, చిన కొండలరావు, భగత్, వకుళాదేవి, శివకొండలరావు, హుస్సేన్ ఖాన్, శివకుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం బుచ్చయ్యతోట ఏరియాలో 55వ వార్డు ప్రెసిడెంట్ మేకపోతుల సోమశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్ మెయిన్ రోడ్డులో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం సమయంలో బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ నాయకులు పాటిబండ్ల బలరాం, దాసరి రావణ్, యద్దల రమేష్, ఉస్మాన్‌ఖాన్, గొడుగు శంకర్, జనసేన పార్టీ నాయకులు యద్దల ప్రహ్లాదరావు, పులిగడ్డ గోపి, యద్దల హేమాచంద్, యద్దల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్ ఆవరణలో...

గుంటూరు, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవం పురస్కరించుకొని పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్ ఆవరణలో బుధవారం తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్మిక సంఘం నాయకులు అర్లయ్య, నార్నె ప్రసాద్, కొత్తపల్లి ఉమామహేశ్వరరావులు భవన్ ఎదుట ఉన్న మాజీ సీఎం దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అనంతరం టపాసులు కాల్చి, సహచర ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీను, కావూరి శ్రీను, కసుకుర్తి సురేష్, మేడసాని బ్రహ్మయ్య, కె.అశోక్, ఆర్.సీతారామయ్య, సుబ్బారావు తదితరులున్నారు.


నెహ్రూనగర్ మెయిన్ రోడ్డులో బాణాసంచా కాలుస్తున్న టీడీపీ శ్రేణులు

ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఎల్ఈడీ స్క్రీన్ల పైవీక్షించిన వేలాదిమంది

గుంటూరు సిటీ, జూన్ 12 : కృష్ణా జిల్లా కేసరపల్లి గ్రామంలోని ఐటి పార్క్ సమీపంలో బుధవారం జరిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున వీక్షించారు. తూర్పు

ప్రమాణ స్వీకారం చూడకుండానే వెనక్కు

● జాతీయ రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడే
● కాజా టోల్గేట్, వారధి వద్ద వేలాది వాహనాలు నిలిపివేత

గుంటూరు, జూన్ 12 : చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని చూడాలని వచ్చిన వేలాది మందికి నిరాశే ఎదురైంది. కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి వద్ద బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుతోపాటు అదేవిధంగా క్యాబినెట్ మంత్రులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే గతానికి భిన్నంగా ఈ దఫా సభా ప్రాంగణం కొంత పరిధికి మాత్రమే పరిమితం కావడంతో లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు సభా ప్రాంగణంలోకి వెళ్లలేక పోయారు. ఉదయం 6 గంటల సమయానికే సభా ప్రాంగణం అంతా పార్టీ కార్యకర్తలు, నాయకులతో కిక్కిరిసి పోయింది. ఆ తర్వాత నుంచి వచ్చేవారు లోనికి వెళ్లడానికి అవకాశం లేక ఎక్కడికక్కడ నిలిచిపోయారు. దీంతో పోలీసులు ఉదయం 7 గంటల నుంచి గన్నవరం వైపు వచ్చే మార్గంలోని వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయడం ప్రారంభించారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించి చివరకు కార్యక్రమం చూడకుండానే వచ్చిందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.


కాజ టోల్‌గేటు వద్ద బారులు తీరిన వాహనాలు

బోరుగడ్డ అనిల్ కార్యాలయం దహనం

● నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు
● కౌంటింగ్ తర్వాత కూడా బెదిరింపులు, హెచ్చరికలు

గుంటూరు, జూన్ 12: గుంటూరులోని వైసీపీ కార్యకర్త బోరుగడ్డ అనిల్‌కుమార్ కార్యాలయానికి బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. దీంతో క్షణాల వ్యవధిలోనే మంటలు ఎగిసిపడి కార్యాలయం పూర్తిగా దహనమైంది. గతంలో కూడా ఒకసారి ఇదే కార్యాలయాన్ని తగలబెట్టారు. అప్పట్లో అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గుర్ని అరెస్టు చేశారు. గతంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాలో కొనసాగిన అనిల్ ప్రస్తుతం వైసీపీ కార్యకర్తగా ఉన్నారు. గడచిన ఐదేళ్లలో ఆయన టీడీపీ, జనసేన నేతలపై తీవ్రమైన అసభ్యకర పదజాలంతో నీచంగా మాట్లాడాడు. జగన్ చెప్తే అరగంటలో చంద్రబాబును లేపేస్తానంటూ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో అనిల్‌కుమార్ తాజాగా చేసిన వ్యక్తులు కలకలం రేపాయి.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంట్లో బెడ్రూంలో కూర్చుంటానంటూ నీచంగా మాట్లాడారు. ఇవేగాక లోకేశ్‌తో పాటు టీడీపీ, జనసేన లోని ముఖ్య నాయకులను అసభ్యకరంగా దూషించడం అనిల్‌కు అలవాటుగా మారింది. తనకు జగన్ బంధువు అని, కేంద్రమంత్రి తన ఇంటికి వస్తాడని, తనకు విదేశాల్లో వ్యాపారాలు ఉన్నాయని చెప్పుకుంటూ ప్రతి ఒక్కరిని దూషిస్తూ రెచ్చిపోయారు. గడిచిన ఐదేళ్లలో అనిల్‌కుమార్ చేసిన దౌర్జన్యం, బెదిరింపులు, అరాచకాలు పరాకాష్టకు చేరాయి. కౌంటింగ్‌కు ముందు కూడా అనిల్


దగ్ధమవుతున్న అనిల్ కార్యాలయం

కుమార్ ఆయన అనుచరులు తన ఇంటి సమీపంలో టీడీపీ కార్యకర్తలపై గొడవపడి వారింటి మీదకు వెళ్లి దౌర్జన్యం చేశారు. ఎన్నికల ఫలితాలు తర్వాత కూడా అనిల్‌కుమార్ సోషల్ మీడియా ద్వారా చేసిన హెచ్చరికలు, దూషణలు ఆయా పార్టీల కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆయన కార్యాలయానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానిక నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఆయన అభిమానులు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

నిబంధనల మేరకే అనుమతులు

● షార్ట్ ఫాల్స్ వల్లే కొన్ని భవనాలకు అనుమతులు పెండింగ్
● నగర కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు(కార్పొరేషన్), జూన్ 12 : నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నామని, షార్ట్ ఫాల్స్ వల్లే కొన్ని భవనాలకు అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి భవన నిర్మాణ అనుమతులు జాప్యంపై నరేడ్కో, క్రెడాయ్, లైసెన్స్ ఇంజినీర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు చేసిన ఆరోపణలను నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా ఖండించారు. టౌన్ ప్లాన్ సిబ్బంది అవినీతికి పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అటువంటి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ నుంచి నూతన భవనాల నిర్మాణాలకు అనుమతులు పొందడానికి ఆన్‌లైన్‌లో ధ్రువీకరించబడిన ఎల్‌టీపీల ద్వారా డీపీఎంఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. సచివాలయ పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి, తదుపరి అనుమతుల కోసం పైఅధికారులకు పంపడం జరుగుతుంది. జీవో నం.119 నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు వివిధ స్థాయిల్లో మంజూరు చేయబడునని తెలిపారు. కేవలం 500 గజాలు మించిన నిర్మాణాల అనుమతులు మాత్రమే కమిషనర్ ఆమోదం కోసం వస్తాయన్నారు. భవన నిర్మాణ అనుమతులు తీసుకున్న మూడేళ్లలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకోవాలని, కాని క్షేత్రస్థాయి పర్యటనల్లో సుమారు 12 ఏళ్ల క్రితం అనుమతి తీసుకున్న భవనాలకు కూడా ప్రస్తుతం ఓసీల కోసం దరఖాస్తు చేయడం గమనించామన్నారు. అలాగే ఓసీ జారీకి ముందే కొన్ని ప్లాట్‌ల్లో నిబంధనలకు విరుద్ధంగా నివాసం ఉండడం గుర్తించామన్నారు. అలాగే నగరపాలక సంస్థలో గతంలో సుమారు రూ.10 కోట్ల విలువగల నకిలీ టీడీఆర్ బాండ్లతో భవన నిర్మాణ అనుమతులు పొంది, జీఎంసీ ఆదాయానికి గండి కొట్టిన అంశంపై సంబంధిత అధికారులపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకుంటుందని, ప్రతి నిర్మాణ అనుమతుల విషయంలో క్షుణ్ణంగా పరిశీలన చేయాల్సిన ఆవశ్యకత ఉన్నందున, అనుమతించిన భవన నిర్మాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు 10 శాతం కన్నా అతిక్రమించిన, సెట్ బ్యాక్స్, సెల్లారుల్లో, టెర్రస్‌ల్లో అనధికార నిర్మాణాలు, రోడ్ వైడెనింగ్ పోర్షన్‌లో పలు అంశాలలో అతిక్రమించి ఉండడం గుర్తించడం వలన ఓసీలు జారీ చేయడం నిరాకరించడం జరుగుతుందన్నారు.

సీఎం చంద్రబాబుని కలిసిన కలెక్టర్, ఎస్పీ

గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడుని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సాయంత్రం ఉండవల్లిలోని సీఎం నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఎస్పీలు పోర్టికోలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



సీఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ

వంద రోజుల్లో గంజాయి రహిత గుంటూరును చూడాలి

● ఎస్పీ తుషార్ డూడీతో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని
● వర్షాకాలానికి ముందే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి
● జీఎంసీ కమిషనర్‌కు సూచనలు



గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): 'గంజాయిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. వెనకున్నది ఎంతటి పెద్దలైనా వదిలిపెట్టొద్దు.. వంద రోజుల్లో గంజాయి అనే మాట గుంటూరు పార్లమెంట్ పరిధిలో వినపడకూడదు, కనపడకూడదు.. రాబోయే వర్షాకాలం దృష్ట్యా నగర పరిధిలో మురుగు కాలవల పారుదల సవ్యంగా ఉండేలా చూసుకోవాలి..' అని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరిలతో బుధవారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఎన్నికల హామీలలో భాగంగా గంజాయి నిర్మూలనపై పెమ్మసాని తాను ఇచ్చిన హామిని నెరవేర్చడంలో భాగంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పలు ప్రజా సమస్యలపై ఎస్పీతో పాటు నగరపాలక సంస్థ కమిషనర్‌తో మాట్లాడి పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. గుంటూరుతో సహా పార్లమెంట్ పరిధిలోని ఎన్నో ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు, కొనుగోళ్ళు పెరిగిపోయా యని, ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ గంజాయి వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నారని అన్నారు. మత్తుమందు విక్రయాలపై ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులుగా మేము, అధికారులుగా మీరు స్పందించి పరిష్కరించేందుకు బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాబోయే వంద రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి మళ్లీ కనపడకూడదని ఆయన ఈ సందర్భంగా ఎస్పీకి స్పష్టం చేశారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ తక్షణమే గంజాయి విక్రేతలపై చర్యలు తీసుకుంటామని, గంజాయి నిర్మూలనకు పోలీస్ డిపార్టుమెంట్ సహకరిస్తుందని తెలిపారు.

నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్పొరేషన్ సౌకర్యాలు కూడా మెరుగుపరచాలని గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరిని పెమ్మసాని ఆదేశించారు. వర్షాకాలం రాకముందే మురుగు కాలువల్లో పూడికలు తొలగించాలని, రాబోవు వర్షాలకు అనుగుణంగా మురుగు కాలువల్లో పారుదల సవ్యంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడా నిలబడకూడదని చెప్పారు. ప్రజల స్థానికంగా మౌలిక సదుపాయాల సమస్య ఏది వచ్చినా కార్పొరేషన్ వైపే చూస్తారని అందుకు అనుగుణంగా అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనిచేయాలని కమిషనర్‌కు పెమ్మసాని స్పష్టం చేశారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



మంత్రి అనితతో అన్నాబత్తుని జయలక్ష్మి, శ్రావణ్‌కుమార్ దంపతులు

మంత్రి అనితకు శుభాకాంక్షలు ..

తెనాలిరూరల్, జూన్ 12: మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వంగలపూడి అనితను గుంటూరు పార్లమెంటరీ తెలుగుమహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, శ్రావణ్‌కుమార్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ప్రమాణస్వీకారోత్సవానికి విచ్చేసిన అనితను అన్నాబత్తుని దంపతులు సత్కరించారు.

100 రోజుల్లో గంజాయి రహిత గుంటూరు

- నగరంలో మురుగు పారుదల వ్యవస్థను పటిష్టం చేయాలి
- వర్షాకాలానికి ముందే యాక్షన్‌ప్లాన్ సిద్ధం కావాలి
- ఎస్పీ తుషార్‌డూడీ, గుంటూరు కమిషనర్‌లకు

కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశం

గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): 'గంజాయిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వెనకున్నది ఎంతటి పెద్దలైనా వదిలిపెట్టొద్దు. 100 రోజుల్లో గంజాయి అనే మాట గుంటూరు పార్లమెంట్ పరిధిలో వినపడకూడదు, కనపడకూడదు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా నగర పరిధిలో మురుగు కాలవల పారుదల సవ్యంగా ఉండేలా చూసుకోవాలి.' అని ఎస్పీ తుషార్ డూడీ, గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తిచేకూరిలను బుధవారం గ్రామీణ అభివృద్ధి, కమ్యూ నికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు.ఎన్నికల హామీల్లో భాగంగా గంజాయి నిర్మూలనపై పెమ్మసాని తాను ఇచ్చిన హామిని నెరవేర్చడంలో భాగంగా చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పలు ప్రజా సమస్యలపై ఎస్పీతో పాటు నగరపాలక సంస్థ కమిషనర్‌తో మాట్లాడి పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. గుంటూరుతో సహా పార్లమెంట్ పరిధిలోని ఎన్నో ప్రాంతాల్లో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు, కొనుగోళ్ళు పెరిగిపోయా యని, ఫలితంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా గంజాయి వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నారన్నారు. మత్తుమందు విక్రయాలపై ప్రజ లకు ఎలాంటి సమస్యలున్నా ప్రజాప్రతినిధులుగా తాము, అధికారులుగా మీరు స్పందించి పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాబోయే వంద రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి మళ్లీ కనపడకూడదని ఆయన ఈ సందర్భంగా ఎస్పీకి స్పష్టంచేశారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ తక్షణమే గంజాయి విక్రేతలపై చర్యలు తీసుకుంటామని, గంజాయి నిర్మూలనకు పోలీసు శాఖ పూర్తిగా కృషి చేస్తుందని తెలిపారు.

గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్పొరేషన్ సౌకర్యాలు కూడా మెరుగుపరచాలని గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరికి పెమ్మసాని ఆదేశించారు. వర్షాకాలం రాకముందే మురుగు కాలువల్లో పూడిక తొలగించాలని, రాబోవు వర్షాలకు అనుగుణంగా మురుగు కాలువల్లో పారుదల సవ్యంగా ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడా నిలబడకూడదని అన్నారు. ప్రజల స్థానికంగా మౌలిక సదుపాయాల సమస్య ఏది వచ్చినా కార్పొరేషన్ వైపే చూస్తారని అందుకు అనుగుణంగా అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనిచేయాలని కమిషనర్‌కు పెమ్మసాని స్పష్టం చేశారు.

ప్రమాణ స్వీకారం చూడకుండానే వెనక్కు..

- జాతీయ రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడే
- కాజా టోల్ గేటు, వారధి వద్ద వేలాది వాహనాలు నిలిపివేత

గుంటూరు, జూన్ 12: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని కల్లారా చూడాలని వచ్చిన వేలాది మందికి నిరాశే ఎదురైంది. కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లివద్ద బుధవారం ఉదయం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుతోపాటు క్యాబినెట్ మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు హాజరయ్యారు. అయితే గతానికి భిన్నంగా ఈదఫా సభాప్రాంగణం కొంత పరిధికి మాత్రమే పరిమితం కావడంతో లక్షలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు సభా ప్రాంగణంలోకి వెళ్ల లేక పోయారు. ఉదయం 6 గంటల సమయానికే సభా ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది. ఆ తర్వాత నుంచి వచ్చేవారు లోనికి వెళ్లడానికి అవకాశం లేక ఎక్కడికక్కడ నిలిచిపోయారు. దీంతో పోలీసులు ఉదయం 7 గంటల నుంచి గన్నవరం వైపు వచ్చే మార్గంలోని వాహనాలను ఎక్కడికక్కడ నిలిపి వేయడం ప్రారంభిం చారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల దూరంలో అధిక సంఖ్యలో నిలిచిపోయాయి.

విద్యార్థులకు పుస్తకాలు సిద్ధం

పొన్నూరుటౌన్, జూన్12: విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు సిద్ధం చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టణ, మండలంలో 93 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ఆయా పాఠశాల్లో చదివే విద్యార్థుల కోసం 5,557 స్కూల్ బ్యాగులను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే 42,881 పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. అన్ని తరగతులకు చెందిన విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 34,430 నోటు పుస్తకాలు కూడా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. పాఠ్య పుస్తకాలను ఇప్పటికే ఆయా ప్రభుత్వ పాఠశాల్లోని ప్రధాన ఉపాధ్యాయులు వారి పాఠశాలలకు తీసుకు వెళుతున్నారని తెలిపారు.

చంద్రబాబుతో సుపరిపాలన

- కూటమి పార్టీల నేతలు
- చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో కూటమి పార్టీల కార్యాలయాల వద్ద వేడుకలు
- ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం
- ప్రమాణ స్వీకార ప్రాంతానికి తరలివెళ్లిన శ్రేణులు

తెనాలి, మారీసుపేట జూన్ 12: నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజనరీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు తోనే సుపరిపాలన సాధ్యమని కూటమి నాయకులు అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో బుధవారం ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సబరాలు చేసుకున్నారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేసి, టపాసులు కాల్చి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిట్ర కనకదుర్గ, ఎన్టీఆర్ జగన్, ఎర్రగుంట్ల మహేష్, గాలి సుజన్, దావీద్, అహ్మద్, కోటేశ్వరరావు, లింగినేని సాంబశివరావు, చల్లా శ్రీనివాసరావు, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో.. నవ్యాంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రులుగా పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నాదెండ్ల మనోహర్‌లు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా టీడీపీ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి వెంకటపూర్ణచంద్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనతరం టపాసులు కాల్చి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కన్నెగంటి మురళికృష్ణ, కాకుమాను ఉపేంద్ర, ఈదర శ్రీనివాసరావు, పావులూరి రాంబాబు, చాట్రగడ్డ ఆంజనేయులు, యర్రగుంట్ల మహేష్, కాకుమాను నరేంద్ర, ఆలపాటి కిరణ్, కె నరేంద్ర, తిరుమలశెట్టి సత్యనారాయణ, గుమ్మడి ప్రసాద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

తెనాలి రూరల్ : నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి, నూతన పరిశ్రమలను నెలకొల్పి అభివృద్ధి సంక్షేమం వైపు నడిపించగలగే సమర్థత కలిగిన దార్శనీకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని గణేష్‌యూత్ కన్వీనర్, టీడీపీ సీనియర్ నాయకులు వీరవల్లి మురళి అన్నారు. బుధవారం సీఎంగా నారా చంద్రబాబునాయుడు, మంత్రులుగా పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్ తదితరులు ప్రమాణం చేసిన సందర్భంగా వీరవల్లిమురళి, కనగాల నాగభూషణంల ఆధ్వర్యంలో అంగలకుదురు గణేష్‌యూత్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యూత్ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి శుభాకంక్షలు తెలిపారు.



చేబ్రోలు నుంచి ప్రమాణస్వీకారానికి తరలివెళ్తున్న టీడీపీ నేతలు



కొల్లిపర మండలం వల్లభాపురంలో కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



తెనాలిలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ శ్రేణులు



రైల్వేస్టేషన్ రోడ్డులో ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తున్న అభిమానులు



కేక్ కట్‌చేస్తున్న వీరవల్లి మురళి, కనగాలనాగభూషణం తదితరులు



తెనాలి రైల్వేస్టేషన్ రోడ్డులో టపాసులు కాల్చుతున్న కూటమి శ్రేణులు

కార్యక్రమంలో కనగాల పిచ్చయ్య, సాంబశివరావు, హనుమంతరరావు, సలాం, ఎల్‌ఎమ్‌ఎల్ ఖాదర్, కె. విష్ణు, నిజాముద్దీన్, బొద్దులూరి వేణు, గొల్లపూడి సాయిగిరి, శ్రీనివాసరరావు, రవీంద్ర, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరుటౌన్, చేబ్రోలు: గన్నవరం కేసరపల్లి వద్ద జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పొన్నూరు, చేబ్రోలు మండలాల నుంచి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరళివెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కోలాహల వాతావరణం నెలకొంది. ప్రమాణస్వీకర కార్యక్రమాలను తిలకించేందుకుగానూ పొన్నూరు పట్టణంలోని మూడు ప్రాంతాల్లో స్క్రీన్లు ఏర్పాటు చేసి లైవ్ ప్రదర్శన ఇచ్చారు. టీడీపీ శ్రేణులు ఆయా కార్యక్రమాలను వీక్షిచారు.

కొల్లిపర : మండల పరిధిలోని వల్లభాపురంలో టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండల కేంద్రం కొల్లిపరలో గుంటక సాయిప్రదీప్‌రెడ్డి శ్రీగంగానమ్మ ఆలయం వద్ద, శ్రీపోతురాజు స్వామి ఆలయం వద్ద 328 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కుబడిని తీర్చుకున్నాడు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు ఎన్టీఆర్ కోటిరెడ్డి, టీడీపీ నేతలు భీమవరపు లంకకోటిరెడ్డి, అవుతు వినోద్‌రెడ్డి, విప్పల రమేష్‌రెడ్డి, మున్నంగి చినసుబ్బారెడ్డి, లంకిరెడ్డి శేషిరెడ్డి, అవుతు సత్యన్నారాయణరెడ్డి, బొట్లా శ్రీరాములరెడ్డి, లంకిరెడ్డి శివరామకృష్ణారెడ్డి, అవుతు సాంబిరెడ్డి పాల్గొన్నారు.

తెనాలి రూరల్ : సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. పట్టణంలోని చినరావూరు పార్క్, 15వ వార్డులో సూర్యదేవర శివలింగప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేసి కేక్‌కట్‌చేసి ప్రజలకు స్వీట్లు పంచి పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. వాసిరెడ్డి సులోచన, గణేష్, ముప్పనేని రాఘవరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నన్నపనేని శ్రీను, సూర్యదేవర నిర్మల, గోళ్ళపూడి నాగిని, గుంటుపల్లి సుజాత, వాసిరెడ్డి జ్యోతి, ఎల్లూరి పద్మ, దేవ భక్తుని శ్రీనివాసరరావు, ఎన్టీఆర్ జగన్, పినపాటి రవీంద్ర పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నారాచంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యాలను సామాన్యులు సైతం వీక్షించాలన్న ఉద్దేశంతో తెనాలిలో ఎల్‌ఈడీస్క్రీన్లు ద్వారా లైవ్ ఏర్పాట్లు చేశారు. తెనాలి పట్టణంలోని మునిసిపల్ మార్కెట్ ప్రాంతంలోని పురవేదిక, గాంధీచౌక్, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్‌స్టాండ్, చిట్టి ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేకప్రసారం ద్వారా ఉదయం 10 గంటల నుంచి వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. పెద్దసంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు.



వర్సిటీ ఎదుట బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్న ఉద్యోగులు, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

వర్సిటీ వద్ద బాణాసంచా పేల్చి సంబరాలు

పెదకాకాని, జూన్ 12: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నాలుగవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలోని టీఎన్ టీయూసీ, టీఎన్‌ఎస్‌ఎఫ్ సంఘాలు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. బుధవారం ముందుగా డైక్‌మన్ ఆడిటోరియంలో చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించిన విద్యార్థి ఉద్యోగ సంఘ నాయకులు వర్సిటీ ముఖద్వారం వద్దకు వచ్చి భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముందుచూపు గల నాయకుడిగా చంద్రబాబుకు గొప్ప పేరు ఉందని, దానిని నిజం చేస్తూ ప్రపంచం గర్వించేలా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిని నిర్మిస్తారని పేర్కొన్నారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు డాక్టర్ వెంకట రమణ, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు వి.విష్ణుప్రసాద్, ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.కోటేశ్వర రావు, ఎల్.రాంబాబు, ఎన్.సాంబయ్య, ఆర్.ఆనంద్, కనకరాజు, ఏ.గోపి, కే.అభిషేక్, ఎన్.శ్రీనివాసరావు, ఎన్.నాగేశ్వరరావు, వి.వరప్రసాద్, ఎంవీఎస్ ప్రభాకర్, ఎన్.విజయ్, టీపీ సురేంద్రరెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

వర్సిటీకి సెలవులు పొడిగింపు... ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి, అనుబంధ కళాశాలలకు వేసవి సెలవులను పొడిగిస్తూ వర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వర్సిటీలోని కళాశాలలు, బాలబాలికల వసతిగృహాలను సిద్ధం చేస్తున్నారు. వాటి దృష్ట్యా ఈనెల 18 నుంచి కళాశాలలు ప్రారంభించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ ఉత్తర్వులు జారీ చేశారు.

అంటువ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారి వేముల ప్రియాంక

కొల్లిపర, జూన్ 12 : వాతావరణంలో వచ్చే మార్పులు వలన అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్నంగిలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మలేరియా మాసోత్సవ ర్యాలీని నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ గృహాలు వద్ద నీటి నిల్వలు లేకుండా చూచుకోవాలన్నారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదన్నారు. గ్రామీణ ప్రజలు పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తెనాలి సబ్‌యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, పీహెచ్‌ఎన్ సుమతి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు

- ఆర్బీకే ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌మోహన్



కె. విజయ్‌మోహన్

తెనాలి రూరల్, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు, మంత్రి వర్గ సభ్యులందరికీ ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా కేంద్రం ఉద్యోగుల సంక్షేమ సంఘం తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే.విజయ్ మోహన్ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు, సిబ్బంది కలిసి కట్టుగా పనిచేస్తూ అన్నదాతల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి ఆదేశాన్ని సూచాతప్పకుండా పాటిస్తూ మంచి పేరు తెస్తామన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా స్పందించి పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రంథాలయ ఉద్యమ నేత వెంకటప్పయ్యకు నివాళి

తెనాలి అర్బన్, జూన్12: గ్రంథాలయ ఉద్యమ నేత వెలగా వెంకటప్పయ్య జయంతి కార్యక్రమాన్ని బుధవారం శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటప్పయ్య జయంతి పురస్కరించుకుని ఆలపాటి కళావతి, రవీంద్ర పీఠం సభ్యులు కార్యక్రమం నిర్వహించారు. వెంకటప్పయ్య చేసిన సేవలను కొనియాడారు. పావులూరి శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



పాఠ్యపుస్తకాలను వ్యాన్‌లో ఎక్కిస్తున్న విద్యాశాఖ సిబ్బంది

పాఠశాలలకు విద్యార్థుల కిట్‌లు పంపిణీ

కొల్లిపర, జూన్ 12 : పాఠశాలలు గురువారం నుంచి పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన పాఠ్య, నోటు పుస్తకాలను ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేస్తున్నట్లు ఎంఈవో ఝాన్సీలత తెలిపారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ సిబ్బంది విద్యార్థులకు సంబంధించిన విద్యార్థి కిట్స్‌ను ఎంఈవో ఝాన్సీలత ఆధ్వర్యంలో వ్యాన్‌ల ద్వారా మండలంలోని పాఠశాలలకు తరలించారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సంబంధించిన పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు మండలంలోని పాఠశాలలకు పంపిణీ చేశామన్నారు. పాఠశాలలు ప్రారంభించిన వెంటనే హెచ్‌ఎంలు విద్యార్థులకు ఆయా కిట్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాకిట్ కమిటీ సభ్యులు ఎంఐఎస్ రమేష్, సీఆర్పీలు మురళి, అలేఖ్య, స్వరూపరాణి, రాంబాబు, రమేష్‌బాబు, సురేష్, పాపయ్య పాల్గొన్నారు.